జగనన్న పాలన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనం

నందిగామ టౌన్: భారత రాజ్యాంగాన్ని నూటికి నూరుశాతం అనుసరిస్తూ అందులోని అంశాలను సంపూర్ణంగా అమలుచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతీయులను ఒక్కటిగా కలిపి ఉంచే మహోత్తర గ్రంథం భారత రాజ్యాంగమన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తన జీవితాన్ని ధారపోశారన్నారు. అంబేడ్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తోందని చెప్పారు. రాజ్యాంగంలో తెలిపిన గ్రామస్వరాజ్యాన్ని సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. అందులో భాగంగానే సచివాలయ వ్యవస్థను రూపొందించి ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేశారని వివరించారు. అంబేడ్కర్‌కు నివాళులర్పించిన వారిలో వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మహ్మద్‌మస్తాన్, పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, చిరుమామిళ్ల చైతన్యకుమార్, పారుపల్లి హరిబాబు, విశ్వనాథపల్లి కృపారావు, బండారు వెంకట్రావ్, కోలేటి సుబ్బారావు, అచ్చి శ్రీకర్, నాయకులు పాల్గొన్నారు.

షేర్‌మహ్మద్‌పేటలో..

షేర్‌మహ్మద్‌పేట(జగ్గయ్యపేట): గ్రామంలోని ఎస్సీ కాలనీలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటానికి కేవీపీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ సేవలను కొనియాడారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కోట కృష్ణ, కౌలురైతు సంఘ నాయకుడు దంతాల వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, దేవయ్య, కిషోర్, వెంకట్రావ్ పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



పేటలో నివాళులర్పిస్తున్న వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, నాయకులు

బీఆర్ అంబేడ్కర్‌కు ఘన నివాళి

కంచికచర్ల: స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా గ్రంథాలయ పాలకుడు అల్లూరు రామచంద్రుడు మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్పవ్యక్తి బీఆర్ అంబేడ్కర్ అని కొనియాడారు. నవంబర్ 26న నేషనల్ లా డే గా జరుపుకుంటారని వివరించారు. మాజీ గ్రంథ పాలకుడు రంగిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగు పండిట్ షేక్ ఇస్మాయేల్, విద్యార్థులు పాల్గొన్నారు.



కంచికచర్లలో గ్రంథాలయంలో..

జగ్గయ్యపేటలో..

జగ్గయ్యపేట అర్బన్: భారత రాజ్యాంగంలోని అంశాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలుచేస్తోందని మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పేర్కొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో ఆదివారం పట్టణ వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సత్యనారాయణపురంలోని ఆనంద సాయి ఆలయం వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రమాణికంగా అందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి నిజమైన నిర్వచనాన్ని ఇచ్చారని కొనియాడారు. మున్సిపల్ కౌన్సిలర్ పాకలపాటి సుందరమ్మ డేవిడ్, పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు గోగుల వెంకయ్య, పెనుగంచిప్రోలు సచివాలయాల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, బీసీ నాయకుడు చంద్రమౌళి, స్థానిక నాయకులు పి.డేవిడ్, అల్లూరి భాస్కర్, జూపూడి దాసు, భీమవరం రమేష్, జాన్‌పీటర్, చింతపల్లి వెంకయ్య, వీరయ్య, జిడుగు నాని పాల్గొన్నారు.



పేట టౌన్‌షిప్‌లో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు

స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో..

స్థానిక విశాఖపట్నం వారి స్టీల్‌ప్లాంట్ జగ్గయ్యపేట లైమ్ స్టోన్ మైన్స్ టౌన్‌షిప్‌లో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగం ఆమోద దినోత్సవాన్ని వేడుకలు నిర్వహించారు.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మైన్స్ మేనేజర్ కిరణ్‌కుమార్‌సింగ్, అసోసియేషన్ సెక్రటరీ డి.విజయకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్‌కుమార్, నాయకులు ముకుంద కోటేశ్వరరావు, ఎస్‌కేటీఎస్ వర్మ, ప్రసాద్‌బాబు, కంపా వెంకటేశ్వర్లు, హేమనాయక్, దోహోజీ, సురేంద్రనాయక్, రవితేజ, విక్రమ్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

నేడు ఆర్డీవో కార్యాలయంలో స్పందన

నందిగామ: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరుగుతుందని ఆర్డీవో పి.సాయిబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు స్పందన కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కంచికచర్లలో..

కంచికచర్ల : ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాన్ని సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ షేక్ నాగుల్‌మీరా ఆదివారం తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మహాధర్నాకు తరలిరావాలని పిలుపు



నందిగామ: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం నుంచి రెండురోజులపాటు విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు పిలుపునిచ్చారు. నందిగామ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో కేంద్రప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ రూపొందించిన పుస్తకాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. విజయవాడలో జరగనున్న మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కటారపు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు సయ్యద్ ఖాసిం, నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అమ్మవారికి కార్తికదీపాలతో అలంకరణ



పెనుగంచిప్రోలు: కార్తికమాసం సందర్భంగా శ్రీతిరుపతమ్మవారి ఆలయం, గర్భాలయంలో ఆదివారం కార్తిక దీపాలతో విశేష అలంకరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అలంకరణకు శ్రీశైలంకు చెందిన వెంకటశేషగిరిరావు, ఉమామహేశ్వరి, హిమబిందు సాయం అందజేశారు. కార్యక్రమంలో ఏఈఓ ఉమాపతి, తిరుమలేశ్వరరావు, ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వెండితాపడం తయారీకి రూ.55 వేల విరాళం



పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీతిరుపతమ్మవారి ఆలయంలో అంకమ్మవారి ఉపాలయం గోపురంనకు వెండి తాపడం తయారీ నిమిత్తం గ్రామానికే చెందిన విష్ణు హార్డ్‌వేర్ అండ్ ఎలక్ట్రికల్ షాప్ యాజమాన్యం మోహనరామ్, టంకాదేవి దంపతులు రూ.55వేలును విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ఆదివారం ఆలయ అధికారుల చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అధికారులు దాతలను అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు.

వైభవంగా సత్యదేవుని కళ్యాణం



నందిగామ: పట్టణ శివారు పల్లగిరి గుట్టపైగల భవాని శంకరస్వామి వారి ఆలయంలో కార్తిక మాసం నేపథ్యంలో ఆదివారం స్వామివారికి భక్తులు అభిషేకాలు చేవారు. అనంతరం సత్యనారాయణస్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు సామూహిక సత్యనారాయణస్వామివారి వ్రతాలు ఆచరించారు. నందిగామ, పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది దంపతులు పీటలపై కూర్చుని పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

మోగులూరు శివాలయంలో దీపోత్సవం



కంచికచర్ల : కార్తికపౌర్ణమిని పురస్కరించుకుని కంచికచర్లతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గల దేవాలయాల్లో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివార్లకు అభిషేకాలు, మహన్యాసపూర్వక అభిషేకాలు, నీరాజన మంత్ర పుష్పములు, అష్టోత్తర పూజలు చేశారు. మోగులూరు శివాలయ ఆవరణలో భక్తులు శివలింగాకృతిలో కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యశర్మ స్వామివారికి విశేష పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



నందిగామ: పట్టణంలోని శివాలయంవీధి ఆదివారం రాత్రి అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. వాసవీ మార్కెట్‌కు చెందిన భక్తుడు హరికృష్ణ ఆధ్వర్యంలో ఈ మహా పడిపూజను నిర్వహించారు. అరటి డొప్పలతో ప్రత్యేకంగా తయారుచేసిన మండపాలలో అయ్యప్ప విగ్రహంతోపాటు పలు దేవతామూర్తుల విగ్రహాలు ఉంచి పూజలు చేశారు. పట్టణానికి చెందిన కొప్పు రమేష్ గురుస్వామి కేరళ సాంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్ధరాత్రి వరకు జరిగిన ఈ మహా పడిపూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మాలధారులు పాల్గొన్నారు.

నేడు సామూహిక సత్యనారాయణ వ్రతం

వీరులపాడు:మండలంలోని పెద్దాపురంలో వేంచేసియున్న దాసాంజనేయస్వామి వారి ఆలయంలో సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహిస్తున్నట్లు అర్చకుడు ఫణిశర్మ తెలిపారు. ఈ వ్రతంలో 50మంది దంపతులు పీటలపై కూర్చుంటున్నారని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

• వైభవంగా కార్తిక పౌర్ణమి పూజలు

జగ్గయ్యపేట అర్బన్: కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం జగ్గయ్యపేట పట్టణంలోని శైవక్షేత్రాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక శ్రీచంద్రమౌళీశ్వరస్వామి ఆలయం(పెద్దశివాలయం), మఠం శివాలయం, శ్రీమహాలక్ష్మి అమ్మవారి వెండిదేవాలయం, నకాశిబ జారులోని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయాల్లో భక్తులు కార్తిక పూజలు చేసి కార్తిక దీపాలను వెలిగించారు. విజయవాడ రోడ్‌లోని శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం అన్ని ఆలయాల్లో కార్తిక దీపోత్సవం నిర్వహించారు.

నందిగామ: కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని నందిగామ పట్టణంతోపాటు మండలంలోని ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఆలయాలలో కార్తిక దీపోత్సవాలు, జ్వాలాతోరణాలు నిర్వహించారు. నందిగామ శివారు కె.కంద్రిక దాసాంజనేయస్వామి వారి ఆలయంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాఘవాపురంలో కార్తికదీపాలు వెలిగించి పూజలు చేశారు.



నందిగామ మండలం రాఘవాపురంలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న భక్తులు



నందిగామ శివాలయంలో జ్వాలాతోరణం



నందిగామ మండలం కె.కంద్రికలో వెలిగించిన లక్ష కార్తిక దీపాలు



జగ్గయ్యపేటలో జ్వాలాతోరణాన్ని దర్శించుకుంటున్న భక్తులు



పేట పెద్దశివాలయంలో జ్వాలాతోరణం



పేటలో కార్తికదీపాలు వెలిగిస్తున్న భక్తులు

మున్నేటి తీరం.. జరభద్రం



మున్నేట్లో సందడి చేస్తున్న వనయాత్రీకులు



మున్నేటికి వెళ్లేదారిలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు


- కార్తిక వనభోజనాలకు భారీగా జనసందోహం
- అప్రమత్తమైన పోలీసులు
- ప్రమాదాల నివారణకు చర్యలు
- ప్రత్యేక నిఘా ఏర్పాటు

నందిగామ: కార్తికమాసం వచ్చిందంటే చాలు.. వనాల్లో జనాలు సందడి చేస్తుంటారు. కులాలు, మతాలకతీతంగా వన భోజనాలకు వెళ్తుంటారు. సమీపంలోని ఏరులు, ఉపనదుల్లో ఈతలు వేసి కేరింతలు కొడతారు. ఇలా నందిగామ ప్రాంతంలోనూ కార్తీకమాసంలో వనభోజనాలకు వచ్చే ప్రజలు సమీపంలోని మున్నేరులో ఈతలు కొడుతూ ఉల్లాసంగా గడుపుతుంటారు. అయితే మున్నేరులో పలుచోట్ల అధికలోతు ఉండటంతోపాటు నీరు కూడా బాగానే ఉంది. ఈ క్రమంలో మున్నేరులో ఈతకు వెళ్లే వారు, సరదాగా నీళ్లలో గడుపుదామనుకునే వారు ఒకింత అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా చిన్నపిల్లలను కంటికి రెప్పలా కాచుకుని ఉండాల్సిన అవసరం ఉంది.

అప్రమత్తమైన పోలీసులు..

డివిజన్ పరిధిలో ముఖ్యంగా మున్నేరు, వైరా నదుల తీరంలో వత్సవాయి, పెనుగంచిప్రోలు, కంచికచర్ల, వీరులపాడు మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల ప్రజలతోపాటు సుదూర ప్రాంతాల నుంచి కూడా వనయాత్రీకులు వస్తూ ఉంటారు. ఈ క్రమంలో సరదాగా ఈతకు వెళ్లి మృత్యువాత పడిన ఘటనలు గతంలో చోటుచేసుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉపనదుల పరివాహక ప్రాంతాల్లో ప్రజలను హెచ్చరిస్తూ ప్రత్యేక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా కార్తీక మాసం పొడవునా వనయాత్రీకులు వచ్చే ప్రాంతాల్లో పోలీసు బీట్‌లను కూడా ఏర్పాటు చేశారు.

సిబ్బందిని అప్రమత్తం చేశాం..



కార్తికమాసం నేపథ్యంలో వన యాత్రకు వచ్చే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశాం. అంతేకాకుండా డివిజన్ పరిధిలో ఉపనదుల పరివాహక ప్రాంతంలో ప్రత్యేక నిఘా కూడా ఏర్పాటు చేశాం. ప్రజలు కూడా అప్రమత్తంగా, బాధ్యతగా ఉంటూ ప్రమాదాల బారినపడకుండా జాగ్రత్త వహించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలను తీసుకువెళ్లినప్పుడు పెద్దవాళ్లు అప్రమత్తంగా ఉండాలి. – జనార్దన్ నాయుడు, ఏసీపీ

సందడిగా మారిన మునేటి తీరం

నందిగామ: మున్నేటి తీరం వన సమారాధకులతో సందడిగా మారింది. కార్తిక మాసం ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో ప్రజలు వన భోజనాలకు తరలివచ్చారు. దీంతో పట్టణ శివారుల్లోని మున్నేటి ఇరువైపులా ఒడ్డున ఉన్న మామిడి తోటలు కళకళలాడాయి. పలు కుల సంఘాలు కూడా వన భోజనాలు ఏర్పాటు చేసుకున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు వనాల్లో సందడి వాతావరణం నెలకొంది. పిల్లలు, పెద్దలు, వృద్ధులనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు వనాల్లో కేరింతలు కొట్టారు.నృత్యాలు, ఆటలు, పాటలు, అంత్యాక్షరి వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నాపెద్దా తేడాలేకుండా అందరూ పాల్గొని సంతోషంగా గడిపారు. మహిళలు ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించి పాలు పొంగించారు.



నందిగామ శివారు మామిడితోటల్లో ఆటపాటల్లో మహిళలు, చిన్నారులు

కార్తిక వనసమారాధన సందడి

నందిగామ టౌన్: కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆదివారం నందిగామ పట్టణ సమీపంలోని మునేటి తీరాన ఉన్న మామిడి తోటల్లో కార్తికవన సమారాధన సందడి కనిపించింది. అమ్మ గార్డెన్స్‌లో గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సామూహిక సత్యనారాయణ వ్రతం, శివలింగ అభిషేక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చేశారు. పెద్దసంఖ్యలో సంఘ నాయకులు, సభ్యులు, ప్రజలు పాల్గొని సందడి చేశారు. అనంతరం కార్తిక అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సుగుణ శేఖరరావు, పూర్ణచంద్రమోహన్, సదాశివరావు, వాచస్పతి, ఉదయలక్ష్మి, రోహిణి, కళ్యాణి, సరస్వతి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కళకళలాడిన మామిడి తోటలు...

పెనుగంచిప్రోలు: కార్తికమాస వన సమారాధనలతో స్థానిక మునేరు అవతల మామిడి తోటలు ఆదివారం కళకళలాడాయి. పెద్దలు, చిన్నారులు అందరూ ఆటపాటలతో సరదాగా గడిపారు. డ్యాన్స్‌లు చేశారు. అందరూ కలిసి సామూహిక వన భోజనాలు చేసి సాయంత్రానికి ఇళ్లకు చేరారు.



నందిగామలో పూజలు చేస్తున్న బ్రాహ్మణ సేవాసంఘం నాయకులు



పెనుగంచిప్రోలులో వన సమారాధనలో సందడి చేస్తున్న మహిళలు, చిన్నారులు

భర్త వేధింపులపై ఫిర్యాదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ఫ్రెజర్‌పేట ఏనుగుల వీధికి చెందిన గర్రె తులసీ, శ్రీనివాస్ భార్యభర్తలు. వీరికి 2007లో వివాహం కాగా ఇద్దరు ఆడ పిల్లలు సంతానం. టీవీ మెకానిక్‌గా పనిచేసే శ్రీనివాస్ కొంతకాలంగా మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని భార్యను వేధింపులకు గురి చేయసాగాడు. భార్య తులసీ ఫిర్యాదు మేరకు కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.